సాక్షి

# ఎన్నికల తర్వాత
# మెట్రో రెండో దశ

- కేంద్రం ఆమోదంతో పనులు ప్రారంభం
- హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి




సాక్షి, సిటీబ్యూరో: లోక్‌సభ ఎన్నికల అనంతరం మెట్రో రైల్ రెండో దశ ప్రాజెక్టుపై కార్యాచరణ చేపట్టనున్నట్లు హైదరాబాద్ మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. రెండో దశపై ఇప్పటికే డీపీఆర్ (డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్)ను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కేబినెట్ అనుమతి కోసం డీపీఆర్‌ను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కేంద్రం ఆమోదంతో మెట్రో రెండో దశ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఎల్బీనగర్ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు మెట్రో రెండో దశ పనులను త్వరలో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మెట్రో ప్రయాణికులు 50 కోట్లకు చేరిన సందర్భంగా అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనతో పాటు మెట్రో రైల్ సీఈఓ, ఎండీ కేవీబీ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మెట్రో ప్రయాణికులను ఆకర్షించే మెట్రో కస్టమర్ లాయలిటీ, గ్రీన్‌మైల్స్ లాయలిటీ క్లబ్ పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. మొదటి దశలో 69 కిలోమీటర్లు పూర్తి చేయగా.. ప్రస్తుతం రెండో దశలో 70 కి.మీ కారిడార్‌లను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 50 కోట్ల సంఖ్యను సూచించే చివరి ప్రయాణికురాలు రాజశ్రీకి లాయిడ్ ఎయిర్ కండీషనర్‌ను బహూకరించారు. మరో అయిదుగురు ప్రయాణికులకు బహుమతులను అందజేశారు. మెట్రో రైల్ కొత్తగా ప్రారంభించిన మెట్రో లాయలిటీ పథకంలో ఎంపికైన వారికి సిల్వర్ బాండ్‌కు రూ.50 వేలు, గోల్డ్ బాండ్‌కు రూ.75 వేలు, ప్లాటినంకు రూ.1.25 లక్షల చొప్పున బహుమతులను ఏడాదికోసారి బహుమతులను అందజేస్తారు.

04/05/2024 | Hyderabad (Hyderabad) | Page : 11
Source : https://epaper.sakshi.com/